## క్లుప్తంగా

### వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న పార్థసారథినాయుడు

**చిత్తూరు రూరల్:** పేద ప్రజలు, నిరాశ్రయులకు ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు పిలుపునిచ్చారు. చలికాలం నేపథ్యంలో మంగళవారం నగరంలోని సంతపేట మాతృసేవా సమితి నిత్యాన్నదాన ఆశ్రయంలో అనాథ వృద్ధులకు ఆయన దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. అన్నదానం చేశారు. సమితి అధ్యక్షులు దేవి కరుణాకరన్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

### వైఎస్సార్‌సీపీ నేత మృతి



చాన్‌బాషా (ఫైల్)

**బంగారుపాళెం:** మండలంలోని తగ్గువారిపల్లె–2 ఎంపీటీసీ సభ్యురాలు షబీనా భర్త, వైఎస్సార్‌సీపీ నేత చాన్‌బాషా అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతిపై రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ చైర్మన్లు దత్తాత్రేయరెడ్డి, నారే సోమశేఖర్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

### రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీల్లో ప్రతిభ



వినోద్‌కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ :** నగరంలోని విద్య జూనియర్ కళాశాలలో సీఈసీ చదువుతున్న వినోద్‌కుమార్ రాష్ట్ర స్థాయి పరుగుపందెం పోటీల్లో ప్రతిభ చాటాడు. మంగళవారం ఆ కళాశాల కరస్పాండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, ఇటీవల నరసరావుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వినోద్ 800 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారుపతకం సాధించాడని చెప్పారు. ఆ విద్యార్థిని అభినందించారు.

### సజ్జలను కలిసిన ఆను



**చిత్తూరు కార్పొరేషన్:** తాడేపల్లెలో మంగళవారం 'హర్ దిల్ మే వైఎస్సార్–హమ్ సబ్ జగన్ కా సాత్ హై' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తూరు నగర పాలక కో–ఆప్షన్ సభ్యులు ఆను, ముస్లిం నాయకులు ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

### హైజంప్‌లో గోల్ట్ మెడల్



రోహిత్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్

**చిత్తూరు కలెక్టరేట్ :** హైజంప్ పోటీల్లో అరుణాచల డిగ్రీ కళాశాల విద్యార్థి రోహిత్ ప్రతిభ చాటాడు. కరస్పాండెంట్ జగన్నాథరెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాలలో సెకండియర్ చదువుతున్న రోహిత్ ఈ నెల 11న తిరుపతిలో ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ కాలేజీ టోర్నమెంట్‌లో పాల్గొని, హైజంప్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి, బంగారు పతకం పొందాడని తెలిపారు. తాము చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. రోహిత్‌ను కరస్పాండెంట్‌తోపాటు అధ్యాపకులు అభినందించారు.

### గుడిసె కూల్చేశారు

**చిత్తూరు రూరల్:** తాము పశువుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నామని, దీనికోసం వేసుకున్న గుడిసెను తన తండ్రి రెండవ భార్య కుటుంబీకులు కూల్చేశారని యాదమరి మండలం ఎర్రచేను గ్రామానికి చెందిన భారతి ఆవేదన వ్యక్తం చేసింది. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడింది. తన తండ్రి కేటాయించిన స్థలంలో గుడిసె వేసుకుని పశువులను ఉంచుతున్నట్టు చెప్పారు. తనకు న్యాయం చేయాలని కోరింది.

### గ్రామ చావడి ఆక్రమణలు తొలగింపు

**తవణంపల్లె:** మండలంలోని గాజులపల్లెలో గ్రామ చావడి ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించి హద్దులు ఏర్పాటు చేశారు. గాజులపల్లెలోని గ్రామచావడి స్థలాన్ని స్థానికులు ఆక్రమించుకున్నారు. దీంతో భూరీసర్వే డీటీ వెంకటరమణ ఆధ్వర్యంలో వీఆర్‌ఓ, సర్వేయర్ సర్వే చేసి ఆక్రమణలు తొలగించారు. గ్రామ చావడి స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### కేంద్ర పథకాలపై అవగాహన

**తవణంపల్లె:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తవణంపల్లె వైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని తెల్లగుండ్లపల్లె, మల్లకుంటలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

# చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



పెద్ద దళితవాడలో స్థానికులతో భోజనం చేస్తున్న మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**చిత్తూరు కార్పొరేషన్:** చరిత్రలో నిలిచిపోయేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక పెద్దదళితవాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు మేయర్ అముద పాల్గొని మాట్లాడారు. సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డును, కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ జగనన్న పరిపాలన చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం తటస్థులతో సమావేశమై భోజనం చేశారు. రాత్రి స్థానికులతో కలిసి నిద్ర చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞాన జగదీష్, టిమ్ము, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి నగర సచివాలయ కన్వీనర్లు రాంగణేష్, కిరణ్, నాయకులు ఎల్‌బీఐ లోకేష్‌రెడ్డి, నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రాత్రి బస చేస్తున్న మేయర్ అముద, ఎమ్మెల్యే



గుడిపాల : మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి

**గుడిపాలలో..**

**గుడిపాల:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మపల్లె సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వలంటీర్లు, గృహసారథులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయి, బాబు, రాకేష్, క్రిష్ణ, సిద్ధ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి**

**బంగారుపాళెం:** సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ అన్నారు. మండలంలోని సంక్రాంతిపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం సాయంత్రం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం గ్రామ సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందించిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, గ్రామ కార్యదర్శి ఉమాపతి, సచివాలయ కన్వీనర్లు కన్నయ్య, పద్మనాభం పాల్గొన్నారు.

**యాదమరి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోర్ధానపల్లె సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు హరనారయణరెడ్డి, రవీంద్రబాబు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం**

**పూతలపట్టు:** రాష్ట్ర ప్రజల సంక్షేమమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకుడు బాబురెడ్డి అన్నారు. మండలంలోని పేటగ్రహారం పంచాయతీ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు పంచాయతీలో రూ.14 కోట్లను ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును, జగనన్నే మా నమ్మకం బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, ఎంపీడీఓ గౌరి, పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, , సింగిల్‌విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, నాయకులు రవినాయుడు, శ్రీనివాసులురెడ్డి, మాసిలామణి, మణి, ప్రవీన్, నాగరాజు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



యాదమరి: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న మనోహర్‌రెడ్డి



పూతలపట్టు: కరపత్రాలను చూపిస్తున్న నాయకులు

## విజయం బిజినెస్ స్కూల్‌కు జాతీయస్థాయి గుర్తింపు



ప్రిన్సిపల్‌కు జాతీయ స్థాయి గుర్తింపు పత్రం అందజేస్తున్న చైర్మన్ తేజోమూర్తి

**చిత్తూరు కలెక్టరేట్ :** స్థానిక పుత్తూరు రోడ్డులోని విజయం బిజినెస్ స్కూల్ కు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని ఆ విద్యాసంస్థ చైర్మన్ తేజోమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యాసంస్థ ప్రారంభించిన మూడేళ్లలోనే ఈ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఎంబీఏ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యాబోధనను అందిస్తున్నామని, అకడమిక్ ఫలితాల్లో, ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ కనబరుస్తున్నట్లు పేర్కొన్నారు. దీనినిగాను గుర్తింపుగా ఆర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూషన్ నుంచి దేశ స్థాయిలో బ్రిలియంట్ బిజినెస్ స్కూల్ ర్యాంకింగ్ ఏ–గ్రేడ్ లభించిందన్నారు. దీనికి కృషి చేసిన ప్రిన్సిపల్ జయంత్, ఎంబీఏ విభాగాధిపతి శేషగిరిరావు, అధ్యాపకులు శ్రీనివాస్, కవితను ఆయన అభినందించారు.

## నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

**పూతలపట్టు:** స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సుచి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కన్సల్‌టేంట్ ఇంటర్నేషనల్ కార్డియాలాజిస్టుతో వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద నారాయణ హార్ట్ సెంటర్‌లో వైద్యం అందిస్తామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈఓ నాగేశ్వర్‌రావు

**బంగారుపాళెం:** స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు 'యూ డైస్ ప్లస్'పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు యూ డైస్ ప్లస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందన్నారు. ఈ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఈఓ–2 రమేష్ బాబు మాట్లాడుతూ.. యూ డైస్ ప్లస్ ప్రొఫార్మాను ఏ విధంగా పూరించాలి, ఎలా నమోదు చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

## సీఈఓను కలిసిన ఎంపీడీఓలు



జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి నుంచి నియమాక పత్రం అందుకుంటున్న ఎంపీడీఓ సాయిలహరి

**చిత్తూరు కార్పొరేషన్:** ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని చిత్తూరు జిల్లాకు కేటాయించబడిన ఎంపీడీఓ సాయిలహరి మంగళవారం జెడ్పీ కార్యాలయంలో సీఈఓ ప్రభాకర్‌రెడ్డిని కలిసి నియమాకపత్రం అందుకున్నారు. అలాగే తిరుపతి జిల్లా బీఎన్ కండ్రిగ ఎంపీడీఓ నరసింహారావు నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన కూడ సీఈఓను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇంటి ముంగిటకే వైద్య సేవలు



గుడిపాల: చికిత్స చేస్తున్న వైద్యులు

**ఐరాల:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటి ముంగిటకే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పొలకలలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో 85 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని మందులు అందజేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు.

**సద్వినియోగం చేసుకోండి**

**యాదమరి:** ఇంటి వద్దకే వైద్య సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి సురేఖ కోరారు. మండలంలోని మాధవరం ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు.

**పాపసముద్రంలో..**

**గుడిపాల:** గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి పవన్ అన్నారు. మండలంలోని పాపసముద్రంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 58 మందికి వైద్యులు చికిత్స చేసి మందులు, మాత్రలు ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది బుజ్జమ్మ, ప్రభావతి, కవిత, రుక్మిణి పాల్గొన్నారు.

## పక్కాగా డీబీటీ సర్వే

**చిత్తూరు కార్పొరేషన్:** క్షేత్రస్థాయిలో డీబీటీ సర్వే పక్కాగా చేయాలని ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం స్థానిక అర్బన్ ఈఈ, ట్రాన్స్‌కో అతిథి గృహంలో డివిజన్ స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో ఆయన సమీక్షించారు. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడానికి వ్యవసాయ సర్వీసులకు మీటర్లు బిగించే ప్రక్రియకు సంబంధించి సర్వే పనులు ప్రారంభించామన్నారు. రైతుల బ్యాంక్ పాసుబుక్, ఆధార్ కార్డు జెరాక్స్‌లను తీసుకుని ఈ నెలలోపు వాటిని ఆన్‌లైన్ చేయాలన్నారు. వర్క్ ఆర్డర్లను ఈనెలలోపు క్లోజ్ చేయాలన్నారు. లేని పక్షంలో సంబంధిత ఏఈల అకౌంట్ నుంచి ఆ మొత్తాలను రికవరీ చేయాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఈఈ పద్మనాభపిళ్లై, డీఈలు శేషాద్రి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, చిన్నారులకు టీకాలు తప్పనిసరి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న వెంకటప్రసాద్

**ఐరాల:** గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని జిల్లా ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి వెంకటప్రసాద్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. రికార్డులు, మందుల నిల్వను తనిఖీ చేశారు. మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఏదేని కారణాల వల్ల టీకా వేయించుకోని (లెఫ్ట్ అవుట్, డ్రాప్ అవుట్) వారిని గుర్తించి వందశాతం టీకాలు వేయాలని సూచించారు. ఇటుకల బట్టీలు, భవన నిర్మాణ కార్మికులు, వలస జీవుల గుడారాలు తదితర ప్రాంతాల్లో పర్యటించి పిల్లలను గుర్తించి, అవసరమైన వారికి టీకాలు వేయించాలన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి టీబీ వ్యాక్సినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సీహెచ్ఓ సుగుణ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆందోళన

**బంగారుపాళెం/యాదమరి:** అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బంగారుపాళెం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. అలాగే యదమరిలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు.

**చిత్తూరులో..**

**చిత్తూరు రూరల్:** అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవచూపాలని సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లె ప్రాంతంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేశారు. తమ సమస్యలను నివేదించారు. నాయకులు నాగరాజు, గంగరాజు , చైతన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, సుజని, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో మెలిగితే శాఖపై గౌరవం

- పెండింగ్ కేసుల దర్యాప్తులో పురోగతి ముఖ్యం
- పోలీస్ స్టేషన్ తనిఖీలో చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి



స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రిషాంత్‌రెడ్డి

**చిత్తూరు అర్బన్:** న్యాయం కోసం, ఆపద సమయంలో స్టేషన్‌కు వచ్చే ప్రజలతో పోలీసులు బాధ్యతతో మెలగడం వల్ల పోలీసుశాఖపై గౌరవం పెరుగుతుందని చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి అన్నారు. బాధితుల ఫిర్యాదులపై సకాలంలో స్పందించకున్నా, వారిపట్ల అమర్యాదగా ప్రవర్తించినా పోలీసుశాఖపై ఉన్న గౌరవం పోతుందని స్పష్టం చేశారు. మంగళవారం చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. సీజ్ చేసి ఉన్న పవాహనాలను త్వరగా క్లియర్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ప్రధాన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, పలు క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని ఉపేక్షించొద్దన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, బాలికల అదృశ్యం, చోరీలు, రోడ్డు ప్రమాదాలపై స్టేషన్‌లో నమోదవుతున్న కేసులు.. కోర్టులకు చార్జ్‌షీట్ దాఖలు చేయకుండా పెండింగ్ కేసులపై అధికారులతో సమీక్షించారు. పలు కేసుల్లో బయటే ఉన్న నిందితులను అరెస్టు చేయాలని, న్యాయస్థానాలు జారీ చేస్తున్న వారెంట్లను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. అలాగే విద్యాసంస్థలు, హోటళ్ల ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా పోలీసులు రోడ్లపై కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి గస్తీని పటిష్టం చేయాలని, రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేకించి దృష్టి పెట్టాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, వివాహ వివాదాలు, సైబర్ నేరాలు, లోన్ యాప్‌ల మోసాలు, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, పోక్సో నేరాలపై సచివాలయాల పోలీసు కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాసమూర్తి, శ్రీనివాస రెడ్డి, సీఐలు విశ్వనాథరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఎస్ఐలు మల్లికార్జున, భారతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పక్కాగా ఉండాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ, కమిషనర్

**చిత్తూరు అర్బన్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ –2024 కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను పక్కాగా, వేగంగా పూర్తి చేయాలని చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ ఆదేశించారు. చిత్తూరు మునిసిపల్ కార్యాలయంలో బీఎల్వోలు, సూపర్‌వైజర్లు, అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 9వ తేదీ వరకు అందిన ఫారం–6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు, వాటికి జతచేసిన సర్టిఫికెట్లను పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న వాటిని ఆమోదించి అప్‌లోడ్ చేయాలన్నారు. దరఖాస్తు పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేయాలన్నారు. బీఎల్వోలు, సూపర్‌వైజర్ అధికారులు సమన్వయంతో పనిచేసి తప్పులు లేని తుది ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. జీరో డోర్ నెంబర్లు, డబుల్ ఎంట్రీలు తదితర దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, మెప్మా సీఎంఎం గోపి పాల్గొన్నారు.

**ఓటరు నమోదులో పొరపాట్లు రానీయొద్దు**



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జేసీ

**పూతలపట్టు:** స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఫారం 6,7,8 క్లెయిముల గురించి బీఎల్వోలతో చర్చించారు. కొత్త ఓటరు నమోదులో పొరపాట్లు ఉంటే సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ఎంపీడీఓతో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ పోటీలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. పూతలపట్టు క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ విజయభాస్కర్, మండల ప్రత్యేక అధికారి జాన్‌విక్టర్, ఎంపీడీఓ గౌరి, డీటీ మహేశ్వరి ఉన్నారు.

**ఓటర్ల నమోదు పారదర్శకంగా నిర్వహించాలి**

**తవణంపల్లె:** ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఓటర్ల నమోదు పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తవణంపల్లె రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మండల స్థాయి అధికారులతో ఓటర్ల నమోదుపై ఆరా తీశారు. నిష్పక్షపాతంగా ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలు చేపట్టాని సూచించారు. తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్, ఎంఈఓలు హేమలత, త్యాగరాజులు రెడ్డి, భూ రీసర్వే డీటీ వెంకటరమణ, బీఎల్వోలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు



కార్మికులతో మాట్లాడుతున్న ఎంహెచ్ఓ, ఏఐటీయూసీ నాయకులు

**చిత్తూరు అర్బన్:** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము సానుకూలంగా ఉన్నామని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ లోకేష్ స్పష్టం చేశారు. మంగళవారం కార్పొరేషన్ వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం నగరంలోని ఓ పార్కులో నిర్వహించారు. ఎంహెచ్‌వో మాట్లాడుతూ, ఇప్పటికే యూనియన్ నాయకులు పేర్కొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, వీలైనంత త్వరగా ఇవి పరిష్కారమవుతాయన్నారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు నాగరాజన్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు తీర్చాలని పలుమార్లు కోరినా ఎలాంటి స్పందన లేదన్నారు. దీనికి నిరసనగా ఈనెల 27 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్టు ప్రకటించారు. సమావేశంలో యూనియన్ నాయకులు దొరస్వామి, గంగయ్య, రాజ్యలక్ష్మి, మంగమ్మ, సుకన్య, సుగుణ, వినాయక, ఈశ్వర్, శోభన్‌బాబు, సుబ్రమణ్యం, రమణి, గోపి, మణి, చంద్ర, రమాదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.

## 16న మండల సమావేశం

**చిత్తూరు రూరల్:** ఈనెల 16న ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.